విమర్శా తరంగాలు:

# "పాడవేరాట్నమా ప్రణవ భారతగీతి"

"యువర్ ఆనర్-హరిజనులు మాపూరి వలములోదిగి, పవిత్ర గంగోదకముగ పరిగణింపబడే అందరినీటిని అపవిత్రంచేస్తున్నారు కాబట్టి ఇంజంక్షన్ యిప్పించగోరుచున్నాం"

రాజపుత్రస్థానంలో రత్నగిరి సనాతన బ్రాహ్మణులు కోర్టులో అర్జీపెట్టుకున్నారీవిధంగా:

ఈ హెచ్చరిక్కగులు, దాంధవ అస్పృశ్యతాపీడ యింకెన్నాళ్లు భగవంతుడా! ఇంకా ఈకాలంలో ఇట్టి ఛాందసాగ్రేసరులు ఉండబట్టే, అంబేద్కర్‌లాంటి అవతారమూర్తులవతరించి, జోష్షీముఖా దాకాంనండిగా గాని, "మేము ప్రత్యేకజాతి మాకు ప్రత్యేకరాజ్యం గావాలని ఆందోళన చెయ్యటం సార్థకమౌతున్నది!

ఒక జిన్నా పాకిస్థాన్ పిడివాదంతోనే, దేశ రాజకీయాభ్యుదయముకు కల్గుతున్న అవరోధం చాలకనా హరిజనులను కూడా అరిజనులగా చేసుకోవాలనుకున్నారు?

హిందూసంఘంలో ఈఅంటరానితనమ్మేము వదలకొట్టేందుకు, మహాత్ములు ఒక్కరుకాలరా! ఇంకెందరు మహాత్ములు పుట్టాలి? యింకెన్నియుగాలు గడవాలి? ప్రపంచమంతా ఒకటిగా మారిపోతున్న ఈకాలంలోగూడ ఒకే పూర్లో వుంటూ, తమశ్రమ అనే రక్తంపిండి, పంటలు పండించుటలో, సంఘాన్ని చన్నకుర్రలాగా మేపటంలో, రైతుకు అండగా వుండే హరిజనులను యింకా అంటరానివారుగా పరిగణించటం, వారిని హీనంగాచూడటం దుస్సహం; క్షంతవ్యంగాదు.

"అంటరానితనమనే సర్పమచ్చ హిందూసంఘానికి వున్నంతకాలం, మనం స్వరాజ్యం స్వీకరించుకొనుటకు అర్హులంగాజాలం" —గాంధీజీ.

దేశక్షేమం, దేశకళ్యాణంకోరకైన, పురాణకాలపు పాతలావాలమవీడి, నవయుగ పురుషులుకండి.

## దొందూ దొందే

"చర్చిల్ (కన్సర్వేటివ్) మరా లేయి అట్లీ (లేబర్) బృందం పెత్తనానికివచ్చినా, ఇండియాగతి యథాగతమే" అనే అభిప్రాయాన్ని అమెరికాలోని ఇండియాలీగు అధ్యక్షుడు జె. జె. సింగ్ చెప్తున్నారు. దీనికి ఆధారం కాన్ఫరెన్స్‌లో అట్లీతో తాను జరిపిన సంభాషణేనట!

కాలక్రమేణ తనిక సామ్రాజ్యవాదమల్లా లేబర్ సామ్రాజ్యవాదముగంగా పరిణమించిందని నమ్మకంగా చెప్పవచ్చు. ఏదాయైతేయేం పల్లాడకొట్టుకోడానికి అన్నట్లు ఎవరు ఇంగ్లండులో పెత్తనానికొస్తేయేం? ఇట్లా నేననుటను మరో ఉదంతంగూడ బలపరుస్తున్నది.

మంత్రికావటంతోనే పత్రికా విలేఖరితో బదకబుర్లుచెప్పారు క్రిప్స్ ఇండియావిషయమై. వెనక 1942లో చర్చిల్ కన్సెంలాగితే యిస్తానన్న జాతీయ ప్రభుత్వాన్ని వెనక్కు పీకినట్లుగనే, యీసారి యీ అట్లీ గూటిందాదో అసలు పత్రికావిలేఖరితో ఇంటర్వ్యూ జరగనేలేదు అంటాడు! కాని 'నాతో ఆయన బదామాటలన్నారు దాబు' అంటూ ఆయన్ను సందర్శించిన విలేఖరి యీనాటికీ అంటూన్నాడుమరి!

---

కనీసం యీవాద్యాన్ని ఆంధ్రదేశంలోనైన యాపుమాపుదాం! ఒకవంక ముతాళయ్యాలు అంబేద్కర్ కోపువేసుకొని అరిజనస్థాన్‌కు, జిన్నా జంటాబట్టి పాకిస్తాన్‌కు కాకిగోలచేస్తు కూతలబోగాకుండ దేశంలోనే కాంగ్రెసును సవర్ణహిందుసంఘమని ప్రకటిస్తున్నారు! కాంగ్రెసువాదులిది సహింపరాదు. అందుచే కాంగ్రెసువాదులు క్రియలో కుల, మత, వర్ణ విభేదముల అధిగమించి, నిక్కమౌపు జాతీయదృష్టిని కార్యాచరణలో కల్గియుండుటద్వారా యితరులందరకు మార్గదర్శకులౌదురని ఆశిస్తున్నాం.

ఈవిషయంలో "ఆంధ్రగాంధీ" యెన్నబడిన శ్రీయుతు పొట్టిశ్రీరాములుగారు నెల్లూరులో చేస్తున్న కృషి అందరికీ ఆదర్శమనగునగాదని ఆశిస్తున్నాం.

## ఆంధ్రరాష్ట్రం హద్దులు

భారతదేశాన్ని యీకరు యీక. ఎముకకు ఎముకగా పీక్కుతినాలని జిన్నా. అంబేద్కర్లు అను రాజకీయ రాబందులు కాచుకునున్నట్లే, ఆంధ్రరాష్ట్రాన్ని పీక్కుతినాలని తమిళ, కన్నడ, ఒఢ్రులు కూడున్నారు.

తమిళులవశైన యాదవకులీయుడు మేయర్ రాధాకృష్ణ నాయుడుగారు 'తిరుపతి మాదే' నంటాడు, కన్నడులులేచి బళ్లారి మాదంటున్నారు. ఇక ఒఢ్రులు హరికృష్ణమెహతాబ్ నాయకులుగా "ఒరియా ప్రాంతాలే కొన్ని ఆంధ్రజిల్లాలలో వుండిపోయినాయి" అని గోలప్రారంభించారు.

కాని వీరందరికీ ఆంధ్రులు "న్యాయానికి, ధర్మానికి కట్టుబడివుంటం తప్ప ధర్మేతర న్యాయేతర మార్గావలంబించి దురాక్రమణకు దిగవద్దు. హిట్లర్ ముసోలినీలాంటి దురాక్రమణదారులే దుర్గతిపాలయ్యారు" అని హెచ్చరించటం అవసరం గాదుగదా!

ఆంధ్రదేశ పుత్తరపుటెల్ల అందరికీ న్యాయం జరుగునట్లు పునర్నిర్ణయించాలని డాక్టరు పట్టాభిగారనే సరికి, భుజాలు తడుముకుంటూ, మెహతాబ్ గారు 'మా ప్రాంతాలే ఆంధ్రలో వున్నాయి' అంటూ లేచారు!

పిడు పల్లమెరుగు; విజం వేపెరుగు. అందరం కాంగ్రెసు వారలమే. కాంగ్రెసో భాషాప్రయుక్తరాష్ట్ర విభజన సూత్రానికి బద్ధమైవుంది. రేపోమాపో జాతీయ ప్రభుత్వం రాకపోదు!

అనాడు తగాదాలకు అభిప్రాయభేదాలకు కారణభూతములయ్యే ప్రాంతములలోని ప్రజల అభిప్రాయానుసారమే నిర్ణయించుకుందాం! ఇప్పుడు కీచులాడుకోవటం, కారాలు మిరియాలు నూరుకోవటం దేనికి? గుర్రాలను కాస్త కట్టివేయండి! లేకుంటే సత్వర సమస్యాపరిష్కారముకు ఇవుడే మమ్ము కాడుమన్నమంటారా? మీరు పిడివాదముల కట్టిపేయకపోతే మార్గాంతరం లేక ఆంధ్రులు ముందడుగు వేయకతప్పదు.

కానీ అలుచూడండి. మీపైనను, మాపైనను మూడోవారున్నారిపాడు! పుర్ణసుకిగితే పిల్లలుమర్కటోతి రొట్టెపంపకం చేసినట్లవుతుందేగాని ఎవ్వరికీ న్యాయం కలగదు.

కాబట్టి కాస్త ఓపికపట్టండి. కీచులాట లేకుండా ప్రజాప్రతినిధుల అధిపత్యంక్రింద ప్రజల అభిప్రాయానుసారమే సరిహద్దులు నిర్ణయించుకుందాం.

## పాడవే రాట్నమా.

"బరంతాతిరిగినా, గోచిపాతకుగూడ గుడ్డ దొరకతేదు ఈఅవమానాన్ని సహింపజాలము. గుడ్డ సాధించటానికి డైరెక్ట్‌యాక్షన్ (ప్రత్యక్ష చర్య)కే దిగదలచుకున్నా"

అంటూ, అలహాబాద్‌లో ఒకవారపత్రిక సంపాదకుడు బాబాసాహెబ్ తన విషాదస్థితిని వెలిబుచ్చుకున్నాడు.

వీకొక్కడికేగాదీయవస్థ. దేశమంతటికీ యిదే దురవస్థ. మానవుడు ఎందరో కట్టగుడ్డలేక, కన్నీరు కారుస్తూ కాలంచేశారు. "కణకణ కంటికన్నీరొలికిన విలువదుపిరి" అని ప్రభుత్వానికి ఎందరు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకపోయింది!

మిలిటరీ అవసరంవచ్చి, కుటిలసహాయం చే కారవ సాహసించలేకపోయింది. కాకుంటే ప్రజలకా స్త అవస్థపాలౌదారనుకుంది!

నదే అమిలిటరీముచ్చటా తీరింది! యుద్ధం సమాప్తమైందిగదా! చూదాం యేమాత్రం గుడ్డయిస్తుందో!

కాగా మిల్లాలు తయారుచేసే గుడ్డగాని, లంకాషైర్ మిల్లులగాని మనకొద్దు. అవిగట్టటమంటే, యిటువాణికొట్లనుదినోట గడ్డికొట్టటమౌతుంది.

ఆచార్య కృపాలని అన్నారు "రాట్నచక్రంపు ప్రణవనాదం జోరున వినిపిస్తున్నట్లయితే యీనాడు యీ గుడ్డలకరువు సమస్యే అవతరించేది గాదు"ని. కాబట్టి పాడవే రాట్నమా ప్రణవభారతగీతి—"అని కీర్తిస్తూ "రాట్నచక్రాన్ని యింటింటా త్రిప్పేమార్గమాలోచించండి. రాజ్యచక్రాన్నిగూడ అదే త్రిప్పక వస్తుంది. 'స్వకార్యం, స్వామి(దేశం) కార్యం' రెం

—[illegible] పేటలో.


# THE WARDEN

## Insurance Co., Ltd.

★

## మళ్ళీ విజయము పొందినది.

1944 సం॥లో వ్యాపారము అంతకు పూర్వముకన్న మించిపోయినది.

వ్యాపారము చేతికివచ్చినది రు .1,21,57000

వ్యాపారము వొప్పుకొన్నది రు 1,04,77000

ఈ రికార్డు వ్యాపారమువల్ల వార్డన్ కంపెనీని గొప్పకంపెనీలలో చేర్చబడమైనది

| అధ్యక్షుడు | మేనేజింగ్ డైరెక్టరు | ఏజన్సీ మేనేజరు |
|---|---|---|
| సర్. చినుభాయి మాధవలాల్ (బారనెట్) | ఎస్. హెచ్. తక్కర్ | ఎమ్. సుందర్‌రాంషెట్టి |

## డి వార్డన్ ఇన్సురెన్సు కంపెని లిమిటెడ్.,

"వార్డన్ గృహము" సర్. ఫెరోజిషా మెహతారోడ్డు,బొంబాయి.

★ కె. హనుమంతరావు, ఇన్సుపెక్టరు, రయిలురోడ్డు, నెల్లూరు.

మద్రాసుబ్రాంచి: ఎమ్. రామారావు, B. A. B. L. బ్రాంచిమేనేజరు. 79. AB. అంబుదాసువీధి. జి. టి. మద్రాసు. ★

★ జనరల్ కమర్షల్ ఏజన్సీ స్పెషల్ ఏజంట్లు. సుబేదార్‌పేట, నెల్లూరు.




—టార్చి

### స్వర్గసీమ

వావాకాలంపోగానే విడుదల చేద్దామనుకుంటున్నారు. రామవతి యిందులో భాగా ప్రైలయింది.

### వేమన

నాగయ్య ప్రధానపాత్రధారి. కె. వి. రెడ్డి దైరెక్టర్. ఇది వాహినీవారి చిత్రాల్లాగానే వుంటుంది.

### పండిత - రాయలు

వ్రాతకోతలన్నీ పూర్తిగావచ్చాయి. గమ్మత్తేమిటంటే దైలాగ్సు తెలుగులోవ్రాయించి అరవంలోకి తర్జుమా అవుతున్నాయి. అందువల్ల సాంప్రదాయాలు జాతీయాలు అన్నటంగావుండవచ్చు. జయమ్మ రుక్మిణి విషయమవుల్లుండగా మ్యూజిక్ డిప్లమోహోల్డర్ వరద రాజన్ ఒక సూపైర్వైజర్ యీచిత్రంలో. మరిగలిస్తే రావే షాబహా-పాత్ర ధరిస్తున్నారు.

### మాయలోకం

చిత్రం పూర్తయిందికాబోలు. శీఘ్రబిగా పాట కచ్చేరీలతో కాలంగడుస్తున్నది. మాయాలోకం నాగమ్మలాగా పేజేస్తుందని రషన్ చూచినవాళ్లంటున్నారు. తర్వాతచిత్రం సీలాసుందర పరిణయమని, శ్రీకృష్ణ శృంగారలీలలని అంటున్నారు. అంటే పారాజీకానికి వెళ్లతున్నదన్న మాట.

### మాయామఛ్చీంద్ర

ప్రొడ్యూసర్ రామయ్య, ఎడిటింగ్, రికార్డింగ్ పూర్తిచేసికొని మద్రాసు చేరినారంటున్నారు. బొంబాయిలో రష్‌ప్రింటు చూచినవాళ్లు 45 లో యీ చిత్రానికి ప్రథమతాంబూలం యిస్తున్నారు. కన్నాంబ యింతచక్కగా దేనిలోనూ నటించలేదని దర్శించిన వారిమాట. ఆభర్ను అమితంగా దూకుతున్నవి. వర్షాలవతలం విడుదలకాబోలు.

### వాల్మీకి

రామావారి 'వాల్మీకి' ఆంధ్రదేశయాత్ర సాగిస్తున్నది. మన 'ఫేమస్' రామానుజంసెట్టి 60 వేలు ఏకదంలో సంపాయిస్తానంటున్నాడి. తిపమణి. తర్వాతచిత్రం కన్యాకుమారట.

### త్యాగయ్య

వార్తలబట్టిచూస్తే పెట్టు చాలా హడావడిగా వున్నట్లుతోస్తుంది. మన గుజరాతీ నాగయ్యచిత్రం టాప్‌స్పీడ్‌లో సాగుతుందని అంటున్నారు.

### అర్ధనారి

ప్రగతిలో సెట్లు నిర్మింపబడ్డాయి. శోభనాచలం సాంగణంలో ఆస్టె హుషారుగాలేదు రఘునాథకు అనుకుంటాము చిత్రాన్ని దసరాకు విడిపించాలని మద్రహ్మణ్యం శీఘ్రకృషి చేస్తున్నారు.

### నర్తనమురళి

చిత్రం ఎట్లాగా ముందు విడుదలౌతుంది. నృత్యానికే ప్రాధాన్యతయిచ్చే ఉదయశంకర్ మేనక, సాధన, రామగోపాల్ మొదలైన వారందరికన్నా ముందుగా నర్తనమురళి రావడం గొప్ప విశేషం. వీరి ప్రేమకవరంగూడ తయారులోవుంది. అయ్యా-య్యా సేమ్ వసుందర నటిస్తుంది.

### గొల్లభామ

పల్లతయారుచేసే మట్టంలోవున్నది. క్రమియా బట్టనుండి ఒకటొకటే స్టిల్సు రిలీజ్‌చేస్తున్నారు తర్వాతచిత్రం 'సతీ మదాలస' అట. ప్రారంభోత్సవానికి "ఆంధ్ర కేసరి" ఏమిటద్దామావిలలోజనలోవుంది.

### తులసి

రాజరాజేశ్వరివారికి తై పె ను చేతికందగానే తులసిని ప్రారంభిస్తారు: వివరపరమాత్మపాషాణమై పోవటం బాగుంటుందా?

### కన్నమ్మ

మంగమ్మబెల్లెడు కన్నమ్మను చూచినోళ్లంతా అభినందిస్తున్నారట. బాలనాగమ్మమాదిరి అద్భుతము తుందని అందనావేస్తునారు. నెక్స్టపిక్చరు 'చంద్రరేఖ'ను వానను స్వయంగా డైరెక్టుచేస్తాడని పుష్పవల్లి అంటున్నది.

ఉదయశంకర్ కల్పనలో అంతరంగిక వర్గప్రవర్తన బాగలేదంటున్నారు. వానశ స్వయంగా ప్రవేశం కల్పించుకోవడం అవసరంగదా.

### వల్లి

వన్నెండోవారంగూడ టిక్కెట్లుదొరకడం దుర్లభంగా వున్నది. పాపం 'ఫిలిం ఇండియా' ఎంత మొత్తుకున్నా ప్రజాభిరం వినడంలేదు.

ప్రగతిస్టుడియో కందస్వామిశెట్టియార్ కొన్నట్లు తెలియవస్తూవున్నది.

### తులసీదాస్

తైపెన్ను చేస్తేవున్నకున్న రాజమ్మ తన చిత్రం తులసీదాసని మనంసుకోమంటుంది. తక్కినవిషయాలింకా తెరలోనేవున్నవి.

—///—

## రేణుకా త్యాగయ్యలో నాదబ్రహ్మ

'శబ్దవిష్టం జగత్' అని ఉపనిషత్తులంటాయి. ప్రణవాశరి 'ఓం' కారనాదం శబ్దానికి మూలం: ఈ నాదంలోనుంచి శృతి, అపృతిలోనుండి 'స్వరం' స్వరంనుండి రాగం, రాగమునుండి గీత పద్యాయి, ఈ నాదంలోనుండే వాద్యం. దాని సోదరి నృత్యంగూడ పుట్టాయి. కాన నృత్య, గీత, వాద్యాదులకు మూలం నాదమే.

రేణుకావారి త్యాగయ్యలో. హిందూసృష్టిలో నాదోత్పత్తి అద్భుతమంగా సంగీతంగా పరిణమించుటలను అప్పటమైన హిమాలయాలు, శివ, పార్వతీల బ్యాక్‌గ్రౌండ్‌తో తీసారా అన్నట్లుగా న్యూటోన్ స్టూడియోలో నిర్మింపిన సీసుచూస్తారు.... త్యాగయ్య షూటింగ్‌లో అంత్యదశ ఆరంభమైంది.

—(బులిటన్)





నెల్లూరు వినాయకలో

ప్రారంభము:

18-8-45 శనివారం

●

తారాగణం :

అద్దంకి — సి. యస్. ఆర్. — బందా
కొచ్చర్లకోట — రఘురామయ్య — ఆరణి
పారుపల్లి సోదరులు — కన్నాంబ — పుష్పవల్లి
కోటిరత్నం — కల్యాణి — శేషమాంబ
— చంద్రిక —

ప్రసిద్ధతారాగణము — అద్భుతమైన సెటింగులు — అమూల్యాలంకారములు
మధురగానములు — సాంకేతిక ప్రజ్ఞాప్రదర్శనము.

●

జెమినీ నిర్మాణము
చమ్రియా రిలీజు

*Distributors for Andhra Ceded & Nizams :*

**CHAMRIA TALKIE DISTRIBUTORS**

MADRAS · BEZWADA · GUNTAKAL · SECUNDARABAD


Printer, Publisher & Editor: N. V. Rama Naidu, The Zamin Ryot Power Press, Danduvari St, Nellore (S.I.)